# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ సోమవారం, 30 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 339 పేజీలు 08 వెల : 6/-


## టైమ్స్ ఆఫ్ వార్త కథనానికి స్పందన

- టైమ్స్ ఆఫ్ వార్తకు స్పందించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లోన్ ఇప్పిస్తానంటూ రూ.20 వేలు వసూలు చేసిన అందే నరేష్ పై క్రిమినల్ కేసు
- సంక్షేమ పథకాల పేరుతో దళారులు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు?
- తీవ్రంగా హెచ్చరించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో అవినీతి అనే శీర్షికన టైమ్స్ ఆఫ్ వార్త తెలుగు దినపత్రికలో ఆదివారం ప్రచురితమైన కథనానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని 18వ మున్సిపల్ వార్డులో అ వార్డు అధికారి పేరు చెప్పి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పట్టా పొందిన లబ్ధిదారుడి ఇండ్ల నిర్మాణపు పనుల కోసం రూ.20 వేల లోన్ ఇప్పిస్తానని ఆ వార్డుకు చెందిన అందే నరేష్ అనే వ్యక్తిపై వచ్చిన అభియోగాలపై సమగ్రంగా విచారించి క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదివారం తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరిస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అట్టహాసంగా పేదింటి కల సహకారం చేసేందుకు ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల వంటి వాటి ఫలాలు ఇప్పిస్తామంటూ ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి తెస్తే అటువంటి వారిపై సమగ్రంగా విచారించి, గుర్తించిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. అంతేగాక రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టే పథకాలన్నీ ప్రభుత్వ పథకాలేనని వాటి ఫలాలు అందజేయడంలో దళారుల ప్రమేయం ఉండనే ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరైనా సంక్షేమ పథకాల ఫలాలను ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తే అటువంటి దళారులకు నమ్మవద్దని, అటువంటి వారిని గుర్తించి తమకు సమాచారం అందిస్తే యుద్ధ ప్రాతిపదికన తమ సంబంధిత అధికారులతో విచారణ చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం తో చరిత్రలో ప్ర ప్రథంగా పేదోడి సొంతింటి కల సహకారం చేసేందుకేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రభుత్వ సంక్షేమ పథకాల బూచి చూపి లోన్లు ఇపిస్తామంటూ, ఇతరేతర విధాలుగా ఆశ చూపించి లబ్ధి పొందాలనుకుంటున్న దళారులతో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హనుమంతరావు లబ్ధిదారులతో కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగిందని కలెక్టర్ వివరించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ నిబంధనల మేరకు దళారుల మాటలను వినకుండా నిర్మాణాలు చేపడితే రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎటువంటి వారి ప్రమేయం లేకుండా అందజేస్తుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. దళారుల పట్ల తాము కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ

- ఇచ్చిన హామీ మేరకు పసుపు బోర్డును ఏర్పాటు చేశాం
- కార్యాలయ ప్రారంభోత్సవ సమావేశంలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా
- అంతర్జాతీయ స్థాయిలో పసుపు పంట ఎగుమతులు జరిగేలా కృషి చేస్తామని వెల్లడి
- తెలంగాణను నక్సలైట్ల అడ్డాగా మార్చొద్దు
- నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఆఫీసు ప్రారంభం
- పాల్గొన్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
- హాజరైన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలో బీఆర్ఎస్ పాలన పోయిందిగానీ.. అవినీతి మాత్రం పోలేదని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ అవినీతిని సహించకుండా ఆ పార్టీని గద్దె దింపితే.. ఆ స్థానంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా అవినీతి పాలననే కొనసాగిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, ధరణి వంటి వాటిని కుటుంబ ఏటీఎంగా మార్చుకున్నారని, పదేళ్లపాటు అన్ని రంగాల్లో దోపిడీకి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. ఇప్పుడు ఢిల్లీ కాంగ్రెస్.. తెలంగాణను తమ ఏటీఎంగా మార్చుకుందన్నారు. రాష్ట్రంలో అవినీతి అంతం కావాలంటే బీజేపీ సర్కారు రావాలన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించారు. ఆ తర్వాత బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన డి.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన కిసాన్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన అర్వింద్ పసుపు బోర్డు కోసం హామీ ఇచ్చారని, ఆ హామీని ప్రధాని మోదీ నెరవేర్చారని అన్నారు. మోదీ ఏదైనా చెప్పారంటే చేసి చూపిస్తారని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుతో.. నిజామాబాద్ రైతుల 40 ఏళ్ల పోరాటం ఫలించిందని, వారి కల నెరవేరిందని పేర్కొన్నారు. ఇకపై ఇక్కడి రైతులు పండించే పసుపు ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి అవుతుందన్నారు. ఇందుకోసం మార్కెటింగ్, ఎక్స్‌పోర్ట్ వ్యవస్థలను ఏర్పాటు చేసి పసుపును ఎగుమతి చేస్తామన్నారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, వియత్నాంతో పాటు ఇతర దేశాలకూ పసుపు ఎగుమతి అవుతోందని తెలిపారు. భారత్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ ద్వారా యూరప్ దేశాలకు ఎక్కువగా ఈ ఎగుమతి కొనసాగుతోందని ఆయన వెల్లడించారు.

**నక్సలైట్లతో చర్చలు ఉండవు..**

నక్సలైట్లు తక్షణమే హింసను వీడి లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలోకి రావాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. ఆదివాసీలు, ఇతర వర్గాలపై నక్సల్స్ హత్యాకాండకు పాల్పడుతున్నారని, ఆయుధాలు వదిలేసేంత వరకూ వారితో చర్చలు ఉండబోవని స్పష్టం చేశారు. లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని వెల్లడించారు. 2026 మార్చిలోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని

మిగతా 7లో..

## జూనియర్ డాక్టర్లు సమ్మె విరమణ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో జూనియర్ డాక్టర్లు తమ సమ్మెను విరమించారు. ప్రభుత్వంతో వారు జరిపిన చర్చలు సఫలం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి తలపెట్టిన సమ్మెను విరమిస్తున్నామని జూడాలు ప్రకటించారు. తమ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని లేదంటే జూన్ 30 నుంచి ధర్నాకు దిగుతామని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఇటీవల సమ్మె నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జూడాలను ఆదివారం చర్చలకు ఆహ్వానించారు. చర్చలకు ముందే ప్రభుత్వం మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేసింది. అలాగే కాలేజీల్లో, అనుబంధ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంచుతామని హామీ ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వంతో తమ చర్చలు సఫలం అయ్యాయని జూడాలు పేర్కొన్నారు. మెడికోలకు భారీగా స్టైఫండ్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో జూడాలు మంత్రి దామోదర రాజనరసింహకు కృతజ్ఞతలు తెలిపారు.

## పూరీలో తొక్కిసలాట..

- ముగ్గురు మృతి పలువురికి గాయాలు
- గుండీచా దేవాలయం వెలుపల ఘటన



**భువనేశ్వర్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఒడిశాలోని పూరీ జగన్నాథ రథయాత్రలో మరోమారు విషాదం చోటుచేసుకుంది. పూరీ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. ఆదివారం ఉదయం గుండీచా దేవాలయం వెలుపల జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు మహిళలు సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 50 మంది పైగా గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్హీ వ్యక్తిగతంగా, ప్రభుత్వం తరఫున క్షమాపణ చెప్పారు. భద్రతా ఏర్పాట్లలో జరిగిన వైఫల్యాలపై విచారణకు ఆదేశించారు. పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ్ ఎస్ స్వియాన్, పోలీస్ సూపరింటెండెంట్ బినిత్ అగర్వాల్‌ను బదిలీ చేశారు. పూరీ సీడీపీ విష్ణు చరణ్ పాటి, పోలీస్ కమాండెంట్ అజరు పథిని సస్పెండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. కాగా తొక్కిసలాటలో మరణించిన వారిని బసంతి సాహు (బోలాగర్హ్), ప్రేమకాంత్ మొహంతి, ప్రవతి దాస్ (బాలిపట్న)గా గుర్తించారు. రథయాత్ర నిర్వహణలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్న విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. వీవీఐపీలకు ప్రోటోకాల్ కల్పించడంలోనే అధికార యంత్రాంగమంతా మునిగితేలిందని బాధితుల

మిగతా 7లో..

## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

- ఢిల్లీ పెద్దలకు రేవంత్ సర్కార్ ఎటిఎంలా
- మారిందంటూనే విచారణ ఎందుకు జరపరు?
- ఒక్క పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తారు?
- అమిత్ షాకు కెటిఆర్ కౌంటర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్రంలో అధి కారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా ఈ ప్రాంత ప్రజల గొంతు కోస్తున్న పచ్చి తెలంగాణ వ్యతిరేకి బిజెపి రాష్ట్రంలో ఎప్ప టికీ అధికారంలోకి రాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తున్న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సిబిఐ, ఇడిలతో వెంట నే విచారణ జరపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. ఆర్.ఆర్. టాక్స్ పేరిట రాహుల్- రేవంత్ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని గతంలో ఆరోపించిన ప్రధాని మో డీ, ఇప్పటి వరకు దర్యాప్తుకు ఆదేశించక పోవడానికి కారణమేంటో చెప్పాలన్నారు. దేశ ప్రధాని హెూదాలో మోదీ, కేంద్ర హెూంమంత్రిగా అమిత్ షా తెలంగాణకు వచ్చి సిఎంపై కేవలం అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు. పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూ టలు పంపుతున్న కాంగ్రెస్ సిఎం అ క్రమాలకు కేంద్ర ప్రభుత్వం అడ్డుకట్ట వేయదా..? అని నిలదీశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌తో బిజెపి కుస్తీ, తెలంగాణ లో మాత్రం దోస్తీ అన్నట్టుగా సాగు తున్న కుమ్మక్కు రాజకీయాలతోనే రేవంత్‌ను బిజెపి పెద్దలు వెనకేసుకొస్తున్నారని ఒక ప్రకటనలో ఆరోపించారు. ఢిల్లీ కాంగ్రెస్‌పార్టీ పెద్దలకు

మిగతా 7లో..

## మెట్రో డీపీఆర్ ఇచ్చింది గత వారమే

- కాంగ్రెస్ కోసమో.. రేవంత్ కోసమో మేం పనిచేయం
- తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: కిషన్‌రెడ్డి
- రెండోదశ మెట్రోపై.. సీఎం రేవంత్‌వి అవగాహనారాహిత్య వ్యాఖ్యలు
- సమస్యలను పరిష్కరించకుండా.. కేంద్రం ఆమోదించడం లేదని చెప్పడం దురదృష్టకరం
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వం గత వారమే కేంద్రానికి మెట్రో రెండో దశ సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) ఇచ్చిందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మెట్రో డీపీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటరిచ్చారు. "మెట్రో రెండోదశకు కేంద్రం ఆమోదం తెలపలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కొంతమంది మంత్రులు అవగాహనారాహిత్యంతో మాట్లాడుతున్నారు. వారి వ్యాఖ్యలు దురదృష్టకరం. సీఎం రేవంత్ ఔనన్నా.. కాదన్నా.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ కోసమో.. రేవంత్‌రెడ్డి కోసమో పనిచేయం. తెలంగాణ ప్రజల కోసమే పనిచేస్తాం" అని వ్యాఖ్యానించారు. కేంద్రానికి గత వారమే మెట్రో డీపీఆర్ అందిందని, మెట్రోను నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీతో రెండో దశకు సంబంధించిన ఎంవోయూ ఎలాంటిది? అనే వివరాలపై చర్చించాల్సి ఉందన్నారు. దీంతోపాటు.. ఎన్ని రైళ్లను ప్రారంభిస్తారు? రైల్వే నెట్‌వర్క్ నిర్వహణ బాధ్యత ఎవరిది? ఖర్చులను ఎవరు భరిస్తారు? అనే అంశాలపై చర్చ జరగాల్సి ఉందని గుర్తుచేశారు. "సీఎం రేవంత్, గతవారం ఢిల్లీకి వచ్చినప్పుడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఇవే అంశాలను అడిగారు. వీటిని, రెండో దశ మెట్రో సమస్యలను పరిష్కరించకుండా.. కేంద్రం ఆమోదించడం లేదని సీఎం రేవంత్ విమర్శలు చేయడం దురదృష్టకరం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
30-06-2025
2

## అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

కామారెడ్డి జిల్లాలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సర్వ శిక్ష విద్య కేంద్ర స్కూల్ విద్యార్థిని డి. ధనశ్రీ నాలుగవ తరగతి అథ్లెటిక్స్ అండర్ 10 స్టాండింగ్ జంపింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయ్యారు.అదేవిధంగా మనీ శ్రావణ్ ఐదవ తరగతి విద్యార్థి జిల్లాస్థాయి మూడవ బహుమతి పొందడం జరిగింది. రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన విద్యార్థులను ప్రిన్సిపల్ హరీష్ గౌడ్, పి ఈ టి కే.శివకుమార్ అభినందించారు. విద్యార్థులు జులై 6న వరంగల్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటున్నారారని పాఠశాల యజమాన్యం తెలిపారు.

## ఆర్కే చిల్డ్రన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఆర్కే చిల్డ్రన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.చిన్నపిల్లల వైద్య నిపుణులు ఎంబిబిఎస్ ఎం.డి రమేష్ చిన్నారులకు వైద్య చికిత్సలు నిర్వహించి చిన్నారులకు అవసర మయిన మందులను పంపిణి చేశారు.200 మంది చిన్నారులకు చికిత్సలు నిర్వహించి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉమాకాంత్ గౌడ్, మోసార్ల శ్రీకాంత్ రెడ్డి,ఆకుల భూపతి,బాలమల్లు,పయ్యావుల అరుణ్, ఆర్ఎంపీలు రమేష్, ఆంజనేయులు, రాజు, ఆసుపత్రి సిబ్బంది రాజశేఖర్, సతీష్ కుమార్, శ్రీకాంత్, రాజేష్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణంలో క్రీడా పరికరాలు కరువు

**క్రీడా పరికరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో క్రీడా పరికరాలు కరువ య్యాయి. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం క్రీడా ప్రాంగ ణాలను ఏర్పాటు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నా ఆ క్రీడా ప్రాంగణంలో పరికరాలను ఏర్పాటు చేయలేదు. దీనికి తోడు వాటిని గ్రామాలకు సుదూరాన ఏర్పాటు చేశారు. నిరూప యోగంగా మారిన ఆ క్రీడా ప్రాంగణాలను వాడుకలో తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. అవసరమైన క్రీడా పరిక రాలను ఏర్పాటు చేస్తే యువత,గ్రామ ప్రజలు, ఈ మైదానాలను సద్వినియోగం చేసు కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయంపై దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, క్రీడా పరికరాలను సరపర చేసి, ఈ ప్రాంగణాలను తిరిగి వాడుకలోకి తీసుకు రావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేడు పోతంగల్ కుర్దు, నాగ్లూర్ రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల మొఖా పరిశీలన

**తహసీల్దార్ రేణుక చౌహాన్**



టైమ్స్ ఆఫ్ వార్త –గాంధారి

భూసమస్యల పరిష్కారం కొరకు గాంధారి పోతంగల్ కుర్దు, నాగ్లూర్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సుల మొఖా పరిశీలన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న రైతులు గ్రామ పంచాయతీ కార్యా లయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉంటుందని ఆమె తెలిపారు.భూ సమస్యలు ఉన్న ఫీల్డ్ లో వెళ్లి మొఖా పరిశీలన చేసి పరిష్కారం చేస్తా మని ఆమె తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## సద్గురు శ్రీ రామానంద మహర్షి ఆత్మ సాక్షాత్కర ధ్యాన తపోదీక్ష ముగింపు

**సిద్ధగురుశక్తిపాతంతో వారి కుమార్తెలకు**
**తత్వ దర్శిని బిరుదుల ప్రధానం**
**పాల్గొన్న వేలాదిమంది భక్తులు**





టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

బాహ్యంగా కనిపించే చైతన్యంతో అనుసంధానం చేయడమే ఆత్మ సాక్షాత్కారం, మానవ జన్మకు సార్ధకత గురించి ఆలోచించి పరబ్రహ్మ సాక్షాత్కారం లేదా ఆత్మసాక్షాత్కారం పొందడమే నిజమైన పరమానందమని రమనేశ్వరంలోని సద్గురు శ్రీ శ్రీ రమణానంద మహర్షి వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామ శివారులోని 180 ఎకరాలలో శ్రీ షిర్డీ సాయిబాబా అనుగ్రహంతో మహాపీఠాన్ని స్థాపించారు. అందులో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వేలాదిమంది భక్తుల సమక్షంలో శ్రీ రమణానంద మహర్షి ఆత్మ సాక్షాత్కారధ్యాన తపో దీక్షను ఆదివారం ముగించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి వేలాది భక్తులు ధ్యానం అవును కార్య క్రమంలో పాల్గొనడం హర్షనీయమన్నారు. రమనేశ్వరంలో సద్గురు 30వ ఆత్మసాక్షాత్కార శుభ దినోత్సవాన్ని ఘనంగా సద్గురు ఆత్మ సాక్షాత్కారం ను నిర్వహించారు. ఈ సందర్భం గా వేలాదిమంది భక్తులు ధ్యానం, హవనం నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. సద్గురు ఆత్మ సాక్షాత్కారం ఎన్ని రకాలుగా నిర్వహించ బడుతుందో అనే విషయాలను, ఒక సమర్ధులైన సద్గురు సేవించినప్పుడే ఆత్మ దర్శనం కలుగుతుందని ప్రవచించారు. ఈ సందర్భంగా వేలాది భక్తులు ధ్యానం, హవనం కార్య సర్వం రుద్రాత్మకం అనే ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆశ్రమ నిర్వాహకులు అన్నిట్లో శివుడిని ఎలా దర్శించాలి ప్రాక్టికల్‌గా అనే విషయాన్ని చెప్పారు. 11 రోజుల మౌన ధ్యాన తపోదీక్షను ముగించిన సిద్ధగురు శక్తిపాతంతో వారి కుమార్తెలైన భవానీ మాత, శివానీ మాతలకు ఆత్మ దర్శనాన్ని కలిగించారు. వారిద్దరికీ తత్వదర్శినీ అనే బిరుదు ప్రదానం కూడా చేశారు. విశేషమైన అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.



## లబానా నాయకుల ముందస్తు హౌస్ అరెస్ట్‌ను ఖండిస్తూ..

**ముక్తకంఠంతో యావత్ లాభాన, రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల, గ్రామ స్థాయి యుద్ధం కు సిద్ధం కావాలి..**
**లాభానా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ పిలుపు..**



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పర్యటన నేపథ్యంలో, గాంధారి మండలంలోని పలు తండాల లో లబానా (లాభానా) సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా గృహ నిర్బంధం (హౌ స్ అరెస్ట్) చేశారు. ఈ చర్యను లబానా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా ఉన్న తమ నాయకులను ఎలాంటి కారణం లేకుండా హౌస్ అరెస్ట్ చేయడం సరికాదని, ఇది తమను రెచ్చగొట్టడమేనని తాన్ సింగ్ నాయక్ అన్నారు.ఇంటెలిజెన్స్ పోలీసులు తమ సమస్యలను తప్పుగా చిత్రీకరించవద్దని, తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. తమ రిజర్వేషన్ సమస్యపై కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇచ్చేందుకు అవకాశం ఇవ్వాలని నిజామాబాద్ ఎంపీ అరవింద్‌ను కలిసినట్లు తాన్ సింగ్ తెలిపారు. ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్ కూడా ఎంపీ అరవింద్‌తో ఫోన్‌లో మాట్లాడారని, జూలైలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయంపై చర్చిస్తామని ఎంపీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. లబానా కులానికి ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం.పోడు భూములకు పట్టాలు ఇవ్వడం.లబానా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం. ప్రభుత్వం ఇలాగే నిర్బంధ ధోరణిని కొనసాగిస్తే, తమ డిమాండ్ల సాధన కోసం రోడ్లపైకి వచ్చి రాస్తా రోకోలు, ర్యాలీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అలాగే, తమ తండాలలోకి మంత్రులను, ఎమ్మెల్యేలను తిరగనివ్వకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు.లబానా సంఘం తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ప్రయత్నిస్తుండగా, అధికార యంత్రాంగం వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు.

## కళ్ళు బాగుంటేనే ప్రపంచాన్ని చూడగలం

**ప్రముఖ కంటి వైద్య నిపుణులు డా. డి. ఎల్. ఎన్. స్వామి, డాక్టర్ రాములు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

కంటిచూపు కాపాడుకుందాం, కళ్ళు బాగుంటేనే ప్రపంచాన్ని చూడవచ్చని,వాటిని నిత్యం రక్షించుకోవాలని ప్రముఖ వైద్యుడు డి.ఎల్.ఎన్.స్వామి,రాములు అన్నారు.నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. శరీర అవయవాల్లో కళ్ళు ప్రధానమైనవని అన్నారు. నేటి వాతావరణ పరిస్థితులలో కాలుశ్యం పెరిగిపోయిందని, కళ్ళలో దుమ్ము, దూలి పేరుకు పోయే అవకాశం ఉన్నదని వారు తెలిపారు. మనుషుల ఆరోగ్యరీత్యా కూడా కంటి పరీక్షలు అవసరమని అన్నారు. క్లబ్ కార్యదర్శి స్వామిదాస్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సంయుక్త కార్య దర్శి డాకం సాయిలు, కోశాధికారి శరత్ కుమార్, క్లబ్ సభ్యులు రామరాజు, సత్య నారాయణ, సంతోష్ నిర్మల్కర్, విజయ్ కుమార్, దాసు, ఆశ నారాయణ, గాలిపల్లి వెంకటేష్, అంబాల గజానంద్, సాయిరెడ్డి, క్లబ్ మేనేజర్ సురేష్ కుమార్, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి రాజు, గణేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఘన స్వాగతం



టైమ్స్ ఆఫ్ వార్త –నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు ఉన్నతా ధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కేంద్ర హెూం మంత్రి మధ్యాహ్నం 2.15 గంటలకు నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) కు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అమిత్ షాకు బొకేలు అంధించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అమిత్ షా వెంట హెలికాప్టర్ లో నిజామాబాద్ కు విచ్చేయగా, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బీజేపీ జాతీయ నాయకుడు కే. లక్ష్మణ్, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అమిత్ షాకు సాదర స్వాగతం పలికారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో కేంద్ర హెూం మంత్రి వినాయక నగర్ చేరుకుని నూతనంగా నెలకొల్పిన జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా బస్వా గార్డెన్ చేరుకుని, పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొని పసుపు రైతులు, బోర్డు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పసుపు బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అధికారికంగా పాల్గొన్న కార్యక్రమాలకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

TIMES OF VARTHA (29-06-2025)M_times of varha main (13-2).qxd 6/30/2025 5:59 AM Page 3



# అడ్వాన్స్డ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి తేవడం శుభ పరిణామం

**మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి**

**వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా అత్యాధునిక వైద్య సౌకర్యాలతో స్థానికంగానే జిల్లా కేంద్రంలో వెల్ నెస్ అడ్వాన్స్డ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిజామాబాదులో అందుబాటులోకి తేవడం శుభ పరిణామం అని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ కు దీటుగా కార్పొరేట్ హాస్పిటల్ కు ఏ మాత్రం తీసిపోకుండా అత్యాధునిక వైద్య విధానంతో ఏడవ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఎదురుగా వెల్ నెస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏడవ బ్రాంచ్ ను యాజమాన్యం సుమన్ గౌడ్, వివేకానంద రెడ్డి, అసద్ ఖాన్, నిజామాబాద్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ ల ఆధ్వర్యంలో వెల్నెస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని లాంచనంగా ప్రారంభించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహీర్ బీన్ హందాన్, నూడ చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ వినయ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు నిర్వహించి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మా హాస్పిటల్‌లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ఆస్పత్రి యాజమాన్య వర్గాలు తెలిపాయి. కార్డియాలజీ, న్యూరా లజీ, గైనాలజీ, ఈఎన్‌టీ, పల్మనాలజీ, క్రిటికల్ కేర్ కు సంబంధించిన అన్ని వైద్య సేవలు అందు బాటులో ఉన్నాయన్నారు. అతి తక్కువ ధరలతో కార్పొరేట్ వైద్యం అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ప్రారంభించా మన్నారు. జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అంది స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రముఖ వైద్యులు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో ఘనంగా బోనాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య మహాలక్ష్మి ఆలయానికి తరలివెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని,ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ బుజ్జి ,గమరపేట శ్రీను,శంకర్,కమల భూమేష్ ,ఆదేపు శంకర్,సురేందర్ ,సాయన్న, వీరేందర్, అజయ్, రాజు ,శేఖర్, నంద్యాల శ్యామ్,సింగం లక్ష్మణ్ ,నర్సారెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘంలో నాగులవంచ వాసులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామం నుండి ఖమ్మం జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ట్రెజరర్ గా ఎన్నికైన గోనె సైదేశ్వర్ రావుకి ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన షేక్ నాగులు మీరా కి గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామస్తులు, అభినందనలు ,శుభాకాంక్షలు తెలిపినారు.

# పసుపు రైతుల కల నెరవేర్చిన కేంద్రానికి ధన్యవాదాలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ ప్రాంత పసుపు రైతుల చిరకాల వాంఛను గుర్తించి పసుపు బోర్డును ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. పసుపు బోర్డు తాత్కాలిక కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బసవ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అత్యధిక విస్తీర్ణంలో పసుపు సాగు చేసే నిజామాబాద్ జిల్లాలో బోర్డును నెలకొల్పడం వల్ల ఈ ప్రాంత రైతుల పోరాటం ఫలించినట్లయ్యిందని అన్నారు. జాతీయ పసుపు బోర్డుతో నిజామాబాద్ జిల్లా ప్రతిష్ట మరింతగా ఇనుమడిస్తుందని, పసుపు రైతులకు ఇతోధికంగా మేలు జరుగుతుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ బోర్డు ఏర్పాటు పసుపు పంట ఎగుమతులు, ఆధునాతన సాగు విధానాలు, యాంత్రీకరణ, సరికొత్త పరిశోధనలు, మెరుగైన మార్కెటింగ్ వంటి వసతులతో పసుపు రైతులకు ప్రయోజనం కలిగేలా కేంద్రం పూర్తిస్థాయిలో బోర్డు ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు తెలంగాణ రైతాంగానికి కావాల్సిన సహాయ సహకారాలను కేంద్రం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తోందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతాంగ ప్రయోజనాల కోసం ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం రూ. లక్ష కోట్ల వరకు వెచ్చించిందని వెల్లడించారు. అంతకుముందు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి స్వాగతోపన్యాసం చేశారు. పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ, నిజామాబాద్ లో నెలకొల్పిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి పసుపు రైతుల పక్షాన ధన్యవాదాలు ప్రకటించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ఐడీఓసి హెలిపాడ్ వద్ద కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ఫ్లవర్ బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మాక్లూర్ మండల పలు గ్రామంలో వనభోజనాల సందడి...

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



మాక్లూర్ మండలంలోని పలు గ్రామల ప్రజలు వనభోజనాలకు వెళ్లారు. ఆయాగ్రామస్తులు కుటుంబ సమేతంగా గ్రామశివారులోని గుట్ట ప్రాంతాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో సంపక్తి భోజనాలు చేశారు. వర్షాకాలం ప్రారంభం కాగానే పస్కరాజులకు నైవేద్యాలు సమర్పించి వనాలలో భోజనాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. జనాలు గ్రామ పొలిమేర్లో పచ్చిక బయలుమధ్య గడిపేందుకు తమ కుటుంబ సభ్యుల మధ్య పెద్ద ఎత్తున వనభోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయం నుండి వనభోజనాల వెళ్లే ప్రజలతో గ్రామాల శివార్లలో కొత్త కళ సంతరించుకుంది. కుటుంబ సభ్యులతో ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ చాలా సంతోషంగా గడిపారు. కొంచెం సేపు వానచినుకుల వచ్చి గంధగోలానికి గురించేసిన ఆయాగ్రామాల ప్రజలు సంతోషంగా గడిపి చికటి పడేలోపు ఇంటికి చేరుకున్నారు.

# లిఫ్టు నీరు వృధా..పట్టించుకోని అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





లిఫ్ట్ నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు బాగుంటేనే రాజ్య బాగుంటుందని, ప్రభుత్వాలు వేల కోట్ల కర్చుచేసి ఎత్తిపోతల ద్వార అన్నదాత పంటలు పండించి దేశానికి అన్నపెట్టట్టానికి నీరు అందించారు. కల్లడి శివారు గాలిబ్ నగర్ వద్ద లిఫ్ట్ ద్వారా గుత్ప చెరువుకి నీరు అందిస్తున్నారు. దీనితో వేల ఎకరాలకు నీరు అందున్నది. అయితే ఈ ఎత్తి పోతల పైపుకు రంధ్రాలుఏర్పడి శిదిలా వస్తకు చేరుకున్నది. ఈ లిఫ్ట్ పైపుల ద్వారా నీరు వృధాపోవడం వలన, లిఫ్ట్ కిందిభాగంలోఉన్న రైతులపోలాల్లో ఎక్కువ నీరు నిలిచి, పంట వేసిన పంట చేతికందక రైతులం నష్టపోతున్నామని,. ఎన్నిసార్లు లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులకు విన్నవించిన మా మోర పట్టించికకోవడం లేదని,ఇకనైనా నీరు వృధా కాకుండ గుత్ప చెరువుకు నీరు అందించేలా చర్యయలు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరారు.

# ఎమ్మెల్సీలతో చర్చించిన తపస్ జిల్లా నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి నిజామాబాద్ విచ్చేసిన సందర్భంగా తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వారితో కలిసి ఉపాధ్యాయ సమస్యలు మీద చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు బద్రీనాథ్,రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు డింగిరి మధుసూదన్,అంబటి నరసయ్య, బాధ్యులు శ్రీనివాస్,శివప్రసాద్,గోవింద్ నాయక్,ఏబీవీపీ రాష్ట్ర భాద్యులు నరేష్ పాల్గొన్నారు.

# బిచ్కుంద పట్టణంలో ఘనంగా భారతమాత బోనాల పండుగ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని బిచ్కుంద మండల కేంద్రంలోని చారిత్రాత్మక మార్కండేయ ఆలయ ప్రాంగణం లో ఉన్న భరత మాత ఆలయంలో ఉత్సాహభరితమైన బోనాలు పండుగ ఊరేగింపు జరిగింది. బోనాలు వేడుకల్లో ముఖ్యమైన భాగమైన ఈ ఊరేగింపు మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నల్ల పోచమ్మ (పెద్ద పోచమ్మ) ఆలయానికి బోనాలు శోభా యాత్రగా తీసుకెళ్లి అమ్మ వారికి సమర్పించారు. ఇది సమాజం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ప్రదర్శిస్తుంది. ఈ కార్యక్రమం సాంప్రదాయలయ బద్ధమైన డప్పు వాయిద్యాలతో బిచ్కుంద పట్టణ వీధుల గుండాపెద్దఎత్తున మహిళలు తలపై బోనాలు ఎత్తుకుని నిర్వహించారు. తెలంగాణలో ఎంతో ఉత్సాహంగా భక్తితో జరుపుకునే బోనాలు పండుగ. సమాజాన్ని దుష్టశక్తుల నుండి కాపాడుతుందని శ్రేయస్సు అదృష్టాన్ని కలుగ జేయాలని బిచ్కుంద మార్కండేయ పద్మశాలి సంఘం వారు ఈ బోనాలు సమర్పించి అనంతరం మందిరం లో మహా అన్నదానం చేశారు. ఈఊరేగింపులో మాజీ. ఎంపీటీసీ డాక్టర్ చంద్రకళ రాజు, మందిరం అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, కోశాధికారి భూమయ్య, మాలేగాం హన్మండ్లు, షేర్ల బాలరాజు, యెల్కోటి రాజు, ఎలకోటి వెంకటేశం, షేర్ల లక్ష్మణ్, మాలేగాం గంగాధర్, రచ్చ శివకాంత్, ప్రతాప్, గంగా భూషణ్, బాల కిషన్, అల్లి సాయిలు, డా.. నర్సింలు, మాలేగాం శ్రీనివాస్, సాయిరాం, బుర్రి సురేష్, బుర్రి గంగాధర్, గంగుల ప్రవీణ్ సహా పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు. లి

# శిలాఫలకం ధ్వంసం..



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మండల కేంద్రంలోని నంది విగ్రహం వద్ద శిలాఫలకం ధ్వంసమైంది. ధ్వంసమైన సిసి రోడ్ ప్రారంభోత్సవ శిలాఫలకం గద్దె నిర్మాణం వెంటనే చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనియెడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. మండల కేంద్రంలో కూల్చివేసిన ప్రారంభోత్సవం శిలాఫలకాన్ని ఆదివారం బిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గత 2022 సంవత్సరంలో అప్పటి సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కోటి రూపాయల తో సిసి రోడ్ల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారని అన్నారు. కొందరు నాయకులు ఉద్దేశపూర్వకంగానే ప్రారంభోత్సవ శిలాఫలక గద్దెను కూల్చివేశారని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే వారం రోజులలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బద్ధం శ్రీనివాస్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు అల్తాఫ్, సీనియర్ నాయకులు గాదారి అశోక్ రెడ్డి, రాజేశ్వరరావు, పోలీస్ బాల్రెడ్డి, నాయకులు మరికంటి దాకయ్య, కొమ్ము సాయిలు, కొర్రి స్వామి, వంగటి సంతోష్, పొన్నం రాజయ్య, వంగరి గణేష్, సాయన్న, వంగిటి రమేష్ రెడ్డి, బి. రాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షాకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్త ఘన స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా జిల్లా కేంద్రంలోని ఐడిఓసి హెలీపాడ్ వద్ద హెలికాప్టర్లో వచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా ఫ్లవర్ బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు.

# మొక్కే కదా అని వదిలేస్తే..



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో గర్ల్స్ హై స్కూల్ తో పాటు ప్రైమరీ స్కూల్ వెనుక భాగంలో మర్రిచెట్టు మొక్కలు పెరుగుతున్నాయి. దీంతో బిల్డింగ్ పైన పగుళ్లు ఏర్పడుతున్నాయి. మర్రిచెట్టు వేళ్ళు స్కూల్ లోపలికి వెళ్లినాయి. మొక్కలతో స్కూల్ బిల్డింగ్ ప్రమాదం పొంచి ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. మొక్కనే కదా అని నిర్లక్ష్యంగా వదిలేస్తే చెట్టే బిల్డింగ్ చేటు చేసే అవకాశాలు ఉన్నాయి. అధికారులు వెంటనే స్పందించి ఈయొక్క చెట్లను తొలగించాలని గ్రామస్తులు కోర్చున్నారు

# గుండెపోటుతో వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఓలేటి రమేష్ గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నివాళులర్పించారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
30-06-2025



## అమిత్ షా పర్యటన సందర్భంగా నిర్బంధ అరెస్టులను ఖండించండి

**అర్ధరాత్రి నుంచి వామపక్ష నేతల గృహనిర్బంధం, అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే**

**పెండింగ్ రైల్వే లైన్ లకు కేంద్రం నుంచి పైసా తేని ఎంపీ ధర్మపురి అరవింద్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పసుపు బోర్డు ఆఫీసు ఓపెనింగ్ కోసం వచ్చిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా సిపిఎం జిల్లా నేతలతో పాటు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను అర్ధరాత్రి నుంచి ఇండ్ల మీద పడి అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లలో బంధించడం ప్రజాస్వామ్యాన్ని పౌర హక్కులను అవహేళన చేయడమేనని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులకు అభిప్రాయపడ్డారు. అరెస్ట్ చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ అమిత్ షా పర్యటన ఉందని అర్ధరాత్రి నుంచి సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, సీనియర్ నాయకులు పెద్ది వెంకట రాములు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు నూర్జహాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ఏసాల గంగాధర్, నగర కమిటీ సభ్యులు రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ లతోపాటు ఇతర వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య ఎలాంటి నిరసనలకు పిలుపు ఇవ్వక పోయినా పదుల సంఖ్యలో పోలీసులు అర్ధరాత్రి నాయకుల ఇండ్ల పార్టీ కార్యాలయాల మీద దాడి చేసి భయభ్రాంతులకు గురి చేయడం కనీస అవసరాలకు బయటకు రాకుండా గృహనిర్బంధం చేయడం మానవ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందన్నారు. అనేక వాగ్దానాలను జిల్లా ప్రజలకు చేసి బిజెపి ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ వాటిని మర్చిపోయాడన్నారు. జిల్లా ప్రజల అసంతృప్తిని నిర్బంధలతో అనచటం సాధ్యం కాదు, గెలవగానే నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ఓపెన్ చేస్తానని చెప్పిన మాట నేటికీ నెరవేరలేదన్నారు. ఆర్మూర్ నుంచి అదిలాబాద్ రైల్వే లైన్, నిజామాబాదు నుంచి అదిలాబాదు డబ్బులు రైల్వే లైన్, బోధన్ నుంచి బీదర్ వరకు రైల్వే లైన్, నిజాంబాద్ నుంచి హైదరాబాద్ వరకు డబల్ రైల్వే లైన్ ప్రతిపాదనలతో పాటు భూసేకరణ జరిగిన నేటికీ దానికి సంబంధించిన నిధులను రాబట్ట లేకపోయారని ఆరోపించారు. ఆర్మూర్ నియోజక వర్గంలో లక్కంపల్లి సేజ్ కోసం 500 ఎకరాల భూమిని రైతుల నుండి సేకరించిన ప్రభుత్వం ఉపాధి కల్పన కోసం ఒక్క పరిశ్రమను తీసుకురాక పోవడం అరవింద్ చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. అంతేకాకుండా జక్రాన్ పల్లి వద్ద నిర్మాణం కోసం భూములను సేకరించి సంవత్సరాలు గడుస్తున్న కేంద్రాన్ని ఒప్పించి అంతర్గత రాష్ట్రాల విమానాశ్రయాన్ని నిర్మాణం చేయడానికి నిధులు తీసుకరాకపోవడం చూస్తే ఈ జిల్లా అభివృద్ధికి బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్నే పెద్ద ఆటంకంగా ఉన్నారనేది అర్థమవుతుందన్నారు నాయకులను దొంగసాటుగా నిర్బంధంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజా సమస్యల జిల్లా అభివృద్ధి పనులను కనుమరుగు చేయాలి అవివేకమైన చర్య అని, ఇప్పటికైనా ధర్మపురి అరవిండ్, కేంద్రమంత్రి అమీత్ షా కు చిత్తశుద్ధి ఉంటే ఈ పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్ నాగన్న, జిల్లా నాయకులు నన్నేసాహెబ్, జంగం గంగాధర్, కొండ గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సమీక్ష సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మార్కెట్కమిటీ కార్యాలయంలో ఆదివారం నాడు జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమీక్ష సమా వేషం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ అమృత, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశాన్ని జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుఅబ్దుల్ఇమ్రోజ్ నాయకత్వంలో విజయ వంతంగా నిర్వహించారు. సమావేశంలో జిల్లాతో పాటు నియోజకవర్గ స్థాయి కీలక నాయకులు కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జుక్కల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మండలాల అధ్యక్షులు ,మండల ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, యువతలో చైతన్యం పెంపు, మండలాల స్థాయిలో కార్యకర్తల సమన్వయం,రాబోయే కార్యక్రమాల ప్రణాళికలపై చర్చలు జరగాయి. అలాగే గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలపడేలా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం ఇవ్వబడింది.

## ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బానోత్ మోహన్ నాయక్ నియామకం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ మండలంలోని రాంపూర్ తండాకు చెందిన బానోత్ మోహన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ, రాములు నాయక్చే నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాల హక్కులకై అనునిత్యం పోరాటం చేసి, బంజారాల అభివృద్ధి కై తన వంతు సహాయ అంది స్తానన్నారు.

## మండల ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్ల అసోసియేషన్ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండల ఎరువులు పురుగుమందులు విత్తన డీలర్ల అసోసియేషన్ సమావేశం చింతకానిలో జరిగినది. దానిలో ముఖ్యముగా చర్చకు వచ్చిన విషయం గత రెండు మూడు సంవత్సరముల నుండి కంపెనీలు హెూల్సేల్ వ్యాపారస్తులు, రిటైల్ డీలర్స్కు డిఏపి ,యూరియా లకు అవసరంలేని సరుకులను లింకులు పెట్టి అమ్మటం మరియు కిరాయితోని కలిపి అమ్మాలంటే బ్లాక్ రేట్ పడుతుంది. అప్పుడు రైతులకు , రీటైల్ వ్యాపా రులపై భారం పడి చట్టపరమైన వ్యాపారము చేయలేకపోతున్నాను. అందువలన అదనపు భారం పడే ఎరువులను కొనుగోలు అమ్మకాలు నిలిపివేయాలని అసోసియేషన్ తీర్మానిం చనైనది. ఈ కార్యక్రమమునకు అసోసియేషన్ బాధ్యులు రవి, మైలవరపు లింగయ్య, రాజేశ్వరరావు ,శ్రీను, నాగేశ్వరరావు , ఇతర డీలర్లు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా కోనాపూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి కమిటీని గ్రామస్తులు అందరూ కలిసి ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జెట్టి.మొగలాకర్ రావు,ఉపాధ్యక్షులుగా చొల్లేటి శ్రీనివాస్, కార్యదర్శిగా వడ్ల శివరాం,శ్రీను, కోశాధికారిగా పన్నెల సాయి రెడ్డి, సలహాదారులుగా మాజీ ఉపసర్పంచ్ వెంకట రమణారావు దేశ్ముఖ్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమను గ్రామాభివృద్ధి కమిటీగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం తమ సహాయ సహకారాలు అందిస్తామని వారు అన్నారు.గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన ఏడవ తరగతిపూర్వ విద్యార్థులు బ్యాచ్ 2004 -2005 యుపిఎస్ విద్యార్థులు ఆదివారం రోజున ఈసన్నపల్లి మల్లన్న టెంపుల్ వద్ద ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. వివిధ రంగాల్లో ఉన్న ప్రతి ఒక్కరు కలిసి సంబరాల్లో మునిగి తేలినారు. 21 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో చదివి వివిధ స్థాయిలో ఉండి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు.

## అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహిళలు మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని మహిళలు బోనాలను అలంకరించి డప్పు చప్పుళ్ల మధ్య ఆలయానికి చేరుకున్నారు.ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో అమ్మవారిని వేడుకున్నారు.

## ఆపదలో చేయూత...

**ప్రమాదంలో మరణించిన సంఘ సభ్యుని కుటుంబానికి సహాయం..**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ ఏఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించిన జుక్కల్ మండలం పడంపల్లి గ్రామానికి చెందిన వాగ్మరి బాలరాజ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. దీంతో ఆదివారం ఆయన కుటుంబాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యాల సంతోష్ తోపాటు ఫౌండేషన్ నాయకులు పరామర్శించారు. అధైర్యపడవద్దు అని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కుటుంబానికి తనవంతుగా రూపాయలు ఐదువేలు ఆర్థిక సహాయం అందించారు. ఫౌండేషన్ కార్యక్రమాలు చురుగ్గా ఉండే బాలరాజ్ ఇలా చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.ఈ కార్య క్రమంలో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ రోటే సాయిలు, బక్రె అనిల్, కాందేవార్ శ్రీకాంత్, నాగ్ నాథ్, తదితరులున్నారు.

## అనంతగిరిలో పర్యాటకుల సందడి

వానాకాలం షురూ అవ్వగానే వారంతపు సెలవులో పట్నం వాసులకు చేరువలో ఉన్న ప్రాంతంగా గుర్తుకు వచ్చేది అనంతగిరి. వికారాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అనంతగిరిలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. ఇక్కడ శ్రీ అనంతపద్మనాభస్వామి దేవాలయంతో పాటు, బుగ్గ రామలింగేశ్వరస్వామి, కోట్పల్లి చెరువులో బోటింగ్కి ఎంతో ఉత్సాహంతో పర్యాటకులు పిల్లలు, పెద్దలు అందరు సందడిగా గడిపి వెళ్లారు. అనంతగిరిగుట్ట అడవిలో చివరి ఘాట్లో ఉన్న నంది ఘాట్ దగ్గర ట్రెక్కింగ్ కోసం వచ్చిన పర్యాటకులు సందడిగా గడుపుతూ, సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షంతో పచ్చటి అడవిలో సెల్ఫీలు దిగుతూ గడిపి వెళ్లారు.నంది ఘాట్ దగ్గర ట్రెక్కింగ్ కోసం వచ్చిన పర్యాటకులు వారి వాహనాలు రోడ్డుపైన నిలపడంలో దారుర్, తాండూర్ వెళ్లే ఆర్టిసి, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలీసులు, సంబంధిత అధికారులు వారాంతపు రోజులలో అయినా ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పలువురు పర్యాటకులు కోరుతున్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులను కలిసిన గొర్రె మచ్చు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఖమ్మం జిల్లాచింతకాని మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన గొర్రె ముచ్చు కరుణాకర్ నేటి గదర్ రిపోర్టర్ గా నియమితులైన సందర్భంగాజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్వాపురం గ్రామం నికి చెందిన కన్నెబోయిన గోపి, నీ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు ఇచ్చి నేటి గద్దర్ న్యూస్ క్యాలెండర్లను అందజేయడం జరిగినది .ఈ క్రమంలో వారు మాట్లాడుతూ.సమాజంలో బాధ్యత యుతమైన పాత్రను పోషిస్తూ, పత్రికరం లోని విలువలను కాపాడవలసినదిగాఅని తెలియపరచి అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వర్లు, బస్వాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల గోపి, సయ్యద్ షాజహాన్, కన్నెబోయిన పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలంలోకి దూసుకు పోయిన కారు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ఆకతాయి చేష్టలు చేస్తూ నడుపుతున్న వాహనం పంట పొలాలలోకి దూసుకెళ్లన సంఘటన బోధన్ పట్టణ శివారులో జరిగింది.ఆదివారం షిఫ్ట్ డిజైర్ కారులో ఏడుగురు వ్యక్తులు అజాగ్రత్తగా అతి వేగంగా వాహనం నడపడం తో కారు రాయకూర్ రోడ్డు లోగల పంట పొలాలలోకి దూసుకు పోయింది. పొలం రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు.



## జూలై 9న చేపట్టే సమ్మెను జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జులై 9న చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ఏఐటీయూసీ ఇతర జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా తీసుకువచ్చి యజమానులకు హక్కులు కల్పించి కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలకు పెంచాలని, కార్మికుల కనీస పెన్షన్ తొమ్మిది వేల రూపాయలకు పెంచుతూ అమలు చేయాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్రమైన సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని, హమాలి ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యాన్ని ఆపి బలోపేతానికి కృషి చేయాలని తదితర డిమాండ్లకు జులై 9న నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, నిజామాబాదులో రాజీవ్గాంధీ ఆడిటోరియం నుంచి పాత కలెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన ఉంటుందని, బోధన్ ఆర్మూర్లలో నిరసన కార్యక్రమాలతో పాటు, ప్రతి మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి, కార్యదర్శి పి. హనుమాన్లు, నాయకులు భానుచందర్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
30-06-2025

5

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అటవీశాఖ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలి

### మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో

### మంత్రి సీతక్కకు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో మల్యాల గోవర్ధన్, ధ్యారంగుల కృష్ణ, రాజారాం కలిసి స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్కకు ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కమిటీ అధ్యక్షులు మల్యాల గోవర్ధన్ సమస్యలను వివరించారు. నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గం పరిధిలో గత కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2005 సంవత్సరంలో పలు దఫాలుగా నాగారం ప్రాంతంలో వేలాది మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో వ్యక్తిగత ఇండ్లు మంజూరు చేయకపోగా ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయలేదని, పూర్తిగా ఇందిరమ్మ ఇండ్లను నిర్లక్ష్యం చేయడంతో ఖాళీ స్థలాలుగానే ఉంచుకోవడం జరిగిందని అన్నారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు. కానీ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చిన తర్వాత కూడా అటవీశాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్లను అడ్డుకొని నిర్మించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత 20 ఏళ్లుగా రెవెన్యూ భూమిగా ఉన్నదాన్ని, ప్రస్తుతం ఇది అటవీ భూమి అంటూ సర్క్యులర్ జారీ చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. సర్క్యులర్ లో బహుజన కాలనీ, దొడ్డికొమురయ్య నగర్, 300 క్వార్టర్స్, అసద్ బాబా నగర్, పెయింటర్ కాలనీ, ధర్మపురి హిల్స్ కాలనీలలో ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వద్దు అంటూ అటవీ అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో నిరుపేదలు వేలమంది స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉంటున్నప్పటికీ ఇటువంటి చర్యలకు పాల్పడితే ఇందిరమ్మ ఇళ్లకు ప్రజలను దూరం చేయడమే అవుతుందని అన్నారు. అటవీశాఖ అధికారులు బహుజన కాలోని, దొడ్డి కొమరయ్య నగర్, 300 క్వార్టర్స్, అసద్ బాబా నగర్, పెయింటర్ కాలనీ ధర్మపురి హిల్స్ కాలనీ, ప్రజల పై పెట్టిన ఆంక్షలు ఎత్తివేయాలని, సమస్య పరిష్కారానికి అటవీశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దేశంలో బిజెపి కులాల మతాల మధ్య చిచ్చు పెడుతుంది.

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




దేశంలో బిజెపి ప్రభుత్వ కులాల మతాల మధ్య అలజడులు సృష్టిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు తెలిపారు ఆదివారం మండల పరిధిలో చింతకాని రాయల వీరయ్య భవనంలో ఏర్పాటు చేసిన రాజకీయ శిక్షణ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న విధానాలను రైతులు కావచ్చు పేద ప్రజలకు కావచ్చు ఎలాంటి వారిని రోడ్డును పడేసి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్నారని ఆయన మండిపడ్డారు. బిజెపి విధానాలను అరికట్టాలంటే ఎర్రజెండా పార్టీలు మాత్రమే వారికి దీటుగా సమాధానం చెప్పగలరని ఆయన తెలిపారు. రైతు చట్టాలను వ్యతిరేకిస్తూ వాటిని రద్దుచేసి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను రోడ్డును పడేస్తున్న దుస్థితి ఈ బీజేపీ ప్రభుత్వంలో కొనసాగుతుందన్నారు అంతేకాకుండా రాష్ట్రంలో కూడా గతంలో 9 సంవత్సరాలు పరిపాలించిన కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇలాంటి విధానాలనే అవలంబించడం వల్లే ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఈరోజు ఇంట్లో కూర్చోబెట్టారన్నారు. నియంత పోకోడలు అలవాటు చేసుకున్న ఏ ప్రభుత్వాలుకైన ప్రజలు తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. కెసిఆర్ అను సరించిన విధానాలను 9 సంవత్సరాల కాలంలో కొత్త పింఛన్లు గాని, కొత్త రేషన్ కార్డులు, గాని కొత్త గృహాలు, కానీ ఇవ్వకపోవడమే పేద ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో నేక వాగ్దానాలు ఇచ్చి అధికారం దక్కించుకుందన్నారు. ఇచ్చిన హామీలలో మహిళలకు బస్సు సౌకర్యం తప్ప ఎక్కడ కూడా వారిచ్చిన ఆరుగారంటీలో అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇలాంటి ప్రభుత్వాలు నమ్మి ప్రజలు మోసపోయారని ఆయన అన్నారు. ఇలాంటి నియంత విధానాలు అవలంబించే ప్రభుత్వాలను ప్రజల మట్టికరిస్తారని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, తోటకూరి వెంకట నరసయ్య, మదుపల్లి కిరణ్ బాబు, దేశ బోయిన ఉపేందర్ మాదినేని రవి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిపి యూనియన్ నూతన కమిటీ ఎన్నిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం మోసరా మండలం మోసరా జిపి యూనియన్ మండల కమిటీని సిఐటియు జిల్లా నాయకుడు నన్నే సాబ్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ హకీమ్, ప్రధాన కార్యదర్శిగా వంశీ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆంజనేయులు ,కోశాధికారిగా రాము, ఉపాధ్యక్షుడిగా లింగం, సహాయ కార్యదర్శిగా నగేష్, కార్యవర్గ సభ్యులుగా శ్రవణ్ కుమార్, రాంబాబు, రమేష్, ఎన్నికయ్యారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని నన్నే సాబ్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం కల్వరాల్ నేషనల్ హైవే 44 గ్రామ సమీపంలో బైక్ అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మృతి చెందినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. బిక్కనూరు గ్రామానికి చెందిన బత్తుల రామచంద్ర (46) నిజామాబాద్ నుండి తన సొంత బైక్ పై భిక్కనూర్ కు వెళుతుండగా బైక్ అదుపుతప్పి ప్రమాదం జరిగింది. తలకు బలమైన గాయాలవడంతో 108 అంబులెన్స్ లో కామారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించగ మృతి చెందారు. కుమారుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల సందడి

మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయంలో భక్తులు ఆదివారం సందడి చే శారు. ఉదయాన్నే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ముందుగా చింతామణి తోగును సందర్శించి పవిత్ర స్నానాలు చేశారు. అనంతరం స్వామివారి గర్భాలయానికి చేరుకుని లక్ష్మీనర్సింహా స్వామివారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. ఇందులో బాగంగానే ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు స్వామి వారి విషిష్టతను ఆలయ చరిత్రను భక్తులకు వివరించారు. అనంతరం గుట్ట క్రింది బాగంలోని దైత అమ్మవారిని దర్శించుకుని అక్కడే సహపంక్తి బోజనాలను చేశారు. గుట్ట ప్రాంతాన్ని పరిశీలించి సందడి చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముక్కామల రాజశేఖ ర్ శర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్, సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను కందించండి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



అక్రమ అరెస్టులను కండించాలని మాక్లూర్ మండల సిపిఐ ఎంఎల్ న్యూ డెమాక్రసి ప్రధాన కార్యదర్శి అన్నారు. హెూం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా నిజామాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాక్లూర్ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్‌లను ఉదయం 8 గంటలకు మాక్లూర్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ,రైతాంగ పోరాటాల ఫలితంగా నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ బీజేపీ నాయకులు మేమే పసుపు బోర్డును ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అరన్నారు.దేశంలో ఉన్నటువంటి పరిశ్రమలను,ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేయడం, కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదను అప్పజెప్పడం సమంజసం కాదని, అలాగే వ్యవసాయ రంగాన్ని మరియు కార్మిక రంగాన్ని వారికి ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.ఆదాని అంబానీ లా మెప్పు కొరకు దేశంలో ఉన్న 89 రకాల ఖనిజ సంపదను అప్పజెప్పడానికి ఆపరేషన్ కగారు పేరట ఆదివాసులను అటవీ నుండి వెళ్ళగొట్టడం, బూటకపు ఎన్కౌంటర్లు చేయడానికి పూనుకున్నదని, మావోయిస్టులను, ఆదివాసులను ఎన్కౌంటర్ పేరిట వందలాది మందిని చంపి అడవిలో ఉన్న ఖనిజ సంపదను ఆదాని , అంబానీ , లకు అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ ఒక దిక్కు, మావోయిస్టులు చర్చలకు తాము సిద్ధమేనని మేధావుల ద్వారా ప్రభుత్వానికి చెప్పినా కానీ ఏమాత్రం పట్టించుకోకుండా అమాయక ప్రజలను చంపడం సరికాదని దేశంలో ఉన్నటువంటి మేధావులు రాజకీయ పార్టీలు శాంతి చర్చలు జరపాలని మొరపెట్టుకున్న గాని, ఏ మాత్రం వినకుండా బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని అన్నారు. తక్షణమే ఆపరేషన్ కంగారు ను ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేసరత్తుగా విడుదల చేయాలని, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్ దంపతులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీలో లోద మెరీడియన్ క్లబ్ హౌస్ లో జరిగిన పోలేబోయిన శ్రీనివాస్, పోలేబోయిన సలుజా దంపతుల కుమార్తె యాషిక ఆఫ్ సారీ ఫంక్షన్ కు కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ దంపతుల విచ్చేసి చిన్నారి యాషికని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు , వీర మహిళలు పాల్గొన్నారు..

## కేంద్ర హెూం శాఖ మంత్రి పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



కేంద్ర హెూం శాఖ మంత్రి నిజామాబాద్ జిల్లా పర్యటన విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాదు పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పర్యటన సభా కార్యక్రమానికి సీనియర్ ఐఏఎస్ అధికారులు, భద్రతా విభాగం ఉన్నతాధికారులు, జిల్లా పాలన అధికారి (కలెక్టర్), అన్ని శాఖల అధికారులు, వారి సిబ్బంది, రైతులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, బందోబస్తు విధులకు వివిధ జిల్లాల నుంచి వచ్చి సమర్థవంతంగా విధులు నిర్వహించిన సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు అనుక్షణం సహకరించినందుకు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాగులవంచలో ముత్యాలమ్మ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో ముత్యాలమ్మ వేడుకలు ఘనంగా జరిగినాయి .పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు బోనాలు సమర్పించినారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొని ఉన్నది. బంధుమిత్రులతో సందడిగా ఉంది.

## డ్రైవర్ ప్రమాద భీమా రూ.5లక్షల చెక్కు అందజేత

### మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల కేంద్రానికి చెందిన శీలం శ్రీను అనే డ్రైవర్ గత కొన్ని నెలల క్రితం భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలి గోడ మీద పడటంతో మృతి చెందడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 2015వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన డ్రైవర్ ప్రమాద భీమా నుండి మంజూరు అయిన రూ.5లక్షల చెక్కును మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ శీలం శ్రీను భార్య శీలం పద్మకు అందజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆనాడు తెలంగాణ అసంఘాటీత కార్మిక సంక్షేమం కోసం, డ్రైవర్ల కోసం తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు డ్రైవర్లకు ప్రమాద భీమా ఏర్పాటు చేశారన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల గాని, వాటర్లో మునిగిగాని, కరెంటు షాకు తో గాని అకస్మికంగా మరణిస్తే ప్రతి డ్రైవర్, జర్నలిస్ట్, హెూంగార్డ్ సోదరులకు ఈ భీమా వర్తించేలా కృషి చేసి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక వేసులు బాటు కల్పించారు ఎంతో మంది డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల వలన ప్రాణాలు కోల్పోతున్నారు. తద్వారా వారి కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయి.. వారు బతికి ఉన్న కాలంలో కూడా జీవిత భీమా కట్టుకోలేని పరిస్థితి వారిది.అలాంటి వారికి మన కెసిఆర్ డైవర్ల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని 2015లో వారికి 5 లక్షల ప్రమాద భీమా అమలుజేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి , నోముల భగత్ హుజూర్నగర్ ఇంచార్జ్ ఒంటెద్దు నరసింహారెడ్డి, బోనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్ రావు, నేవూరి ధర్మేందర్ రెడ్డి, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లట్లపల్లి ఉప్పలయ్య గుండగని అంబయ్య పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-06-2025)M_times of varha main (13-2).qxd 6/30/2025 5:59 AM Page 6

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 30-06-2025


# ఘనంగా దాసరి రాహుల్ ప్రదీప్ పుట్టినరోజు వేడుకలు..

**సుమారు 800 మంది నిరుపేదలకు అన్న దానం..**

**రాహుల్ పేరుమీద పేదల ఆకలి తీర్చడం చూపరులను ఆకట్టుకుంది...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

పుట్టినరోజు అంటే వ్యక్తిగత వేడుక కానీ, ఆ వేడుకను సామాజిక సేవకు అంకితం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ దాసరి, ఆయన టీం సభ్యులు మరోసారి చాటుకున్నారు. ఆదివారం తన జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తిరుమల పుణ్యక్షేత్రంలో ఉండగా, కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ కాలనీలో ఆయన కార్యాలయం వద్ద రాహుల్ అభిమానులు, 'టీం రాహుల్' సభ్యులు భారీ సేవా కార్యక్రమాలతో ఆయన ఆశయాలకు అండగా నిలిచారు. తల్లిదండ్రుల స్మారకార్థం సేవా యజ్ఞం దాసరి శ్రీనివాసరావు, మైనేని ప్రసన్న ల జ్ఞాపకార్థం రాహుల్ ప్రదీప్ ఎంతోకాలంగా నిర్వహిస్తున్న సేవా యజ్ఞాన్ని ఆయన పుట్టినరోజున టీం రాహుల్ సభ్యులు కొనసాగించారు. రాహుల్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సుమారు 800 మంది నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టారు. ఆయన టీం సభ్యులు రాహుల్ పేరుమీద పేదల ఆకలి తీర్చడం చూపరులను ఆకట్టుకుంది. అనాథల మొహంలో ఆనందం ఇదే స్ఫూర్తితో టీం రాహుల్ సభ్యుడు అర్జున్, ఆర్. జె ఫౌండేషన్ ద్వారా అనాథ శరణాలయాల్లోని పిల్లలకు ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు. పసి హృదయాలు ప్లకార్డుల రూపంలో తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్న తీరు అక్కడున్న వారిని కదిలించింది. ఒక వ్యక్తి పుట్టినరోజు వేడుక, సామూహిక సేవా కార్యక్రమంగా



మారడం, సమాజానికి స్ఫూర్తిదాయకమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీం రాహుల్ ముఖ్య సభ్యులు ఎడ్ల రంజిత్, ఇప్ప.రాకేష్, బుల్లెట్ రవి, రవీందర్, మహేష్, మారుతి, శ్యామ్ సుందర్, కోటేష్, అనిల్, శ్రీను, అర్జున్, హరి, సత్య, శంకరయ్య, తదితరులున్నారు.

## మనం మారగలం - మనమే మార్చగలం

**- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ప్రపంచంలో మార్పు కు మనిషే కారణమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంప్రూవ్ యువర్ డే అనే క్లాస్ బోధించారు. సభకు బోయినపల్లి శ్రీజ, షేక్ సాజిదా, షేక్ సమీరా లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ మనం మారగలం మనమే మార్చగలం అని తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఐదు ఏరియాల్లో అప్డేట్ కావాలని తెలిపారు. వ్యక్తిగతంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా, ప్రకృతి పరంగా మంచిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ప్రపంచంలో అన్నింటికన్నా గొప్ప ఆశయం ప్రకృతిని, ప్రజలను కాపాడేందుకు ప్రయత్నం చేయడమేనన్నారు. ప్రకృతిని, పర్యావరణానికి హాని చేసే, ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెట్టే వారిపట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు సమైక్యంగా వీటిని ఎదుర్కోవాలన్నారు. యువత రాజకీయాలను అవగాహన పెంచుకుని మంచి రాజకీయాలు పెంచేందుకు కృషి చేయాలని కోరారు. కుటుంబ విలువలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో కుటుంబం ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడుకోకపోతే మానవాళి అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 100 మంది పాల్గొన్నారు. బోయినపల్లి అంజయ్య, బోయినపల్లి సురేష్, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి అప్పారావు , కొండేటి ప్రవీణ్, కిలారు సురేష్, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల అజెయ్ కుమార్, తన్నీరు పుల్లారావు, నంజాల నిరంజన్ రావు, ఖమ్మం మైత్రి డెవలపర్స్ అధినేత శెట్టి శ్రీనివాస్, కుక్కల కోటేశ్వరరావు, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అప్పాచారి, కందికొండ శ్రీనివాస్, బంధం శ్రీనివాసరావు, కనగాల రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కుట్రలో పోలీసులు పావులు కావొద్దు

**ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం**

**బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

హైదరాబాద్ : తెలంగాణ పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలను పాటించి ప్రభుత్వ కుట్రల్లో పావులుగా మారొద్దని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ విషయంలో సీఎం బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలో అంతర్గత శాంతిభద్రతలకు భంగం కలిగే ప్రమాదముందని హెచ్చరించారు. ట్యాపింగ్ కేసును సిట్ అధికారులు విచారణ చేస్తున్నారా? గాంధీ భవన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు విచారణ చేస్తున్నారా? తెలియని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. పోలీసులకు తెలియని విషయాలు ముందుగా వారికెలా తెలుస్తున్నాయని




ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చే చవకబారు లీకుల ఆధారంగా బీఆర్ఎస్ నేతలపై మీడియా దుష్ప్రచారం చేస్తున్నదని విమర్శించారు. అభిమాన నాయకులపై ఫేక్ ప్రచారాలు చేయడాన్ని తట్టుకోలేక ప్రజలు దాడి చేశారనీ, దానికి ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశం పూర్తిగా పోలీసు శాఖకు సంబంధించిన విషయమనీ, రాజకీయాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్‌వీ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఫ్లైఓవర్ కి పిజెఆర్ పేరు పెట్టడం అభినందనీయం..

**పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు...**

**టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ ఔటర్ రింగ్ రోడ్ కి పిజెఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజె ఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## తిరుమలలో ఆకట్టుకున్న చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన..

**నృత్య ప్రదర్శన లో పాల్గొన్న బిందు మాధవి...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో హైదరాబాద్ చిన్నారుల కూచిపూడి నృత్యం పలువురుని ఆకట్టుకుంది. తిరుపతిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్ సౌజన్యంతో అన్నమాచార్య ఆర్ట్స్ అకాడమీ ఆస్థాన మండపంలో చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ నృత్య ప్రదర్శనలో నగరంలోని హైదర్ నగర్ రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన ఆధ్వర్యంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలో పాల్గొన్నారు. చిన్నారుల కూచిపూడి నృత్య ప్రదర్శనలో బిందు మాధవి, భావనలతో పాటు పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరింపజేసింది. ఈ సందర్భంగా రుహని కూచిపూడి నృత్య అకాడమీ నిర్వాహకురాలు నేరెళ్ల కల్పన మాట్లాడుతూ రుహని కూచిపూడి అకాడమీలో కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న చిన్నారులు తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన మండపంలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో అకాడమీ చిన్నారులు అద్భుతమైన ప్రదర్శన చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు. ఈ ప్రదర్శనలో చిన్నారుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# భద్రాద్రి గిరిజనంపై ప్రధాని ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం నిర్వహించిన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా గిరిజన మహిళలు శ్రమ గురించి ప్రస్తావించడంతో వారి ఘనత జాతీయ స్థా యిలో మార్మోగినట్లయింది. భద్రాచలం పట్టణంలో శ్రీరామ జాయిం ట్ లయబిలిటీ గ్రూపు, శ్రీలక్ష్మీగణపతి జాయింట్ లయబిలిటీ గ్రూప్, దమ్మక్క జాయింట్ లయబిలిటీ గ్రూప్‌లు తయారుచేసే మిల్లెట్ బిస్కెట్ల ఘనత గురించి మోడీ ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్‌లో ప్రధాని మాట్లాడుతూ.. "నా ప్రియమైన దేశప్రజలారా.. మహిళల నేతృత్వంలోని అభివృద్ధి మంత్రం భారతదేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించడానికి సిద్ధంగా ఉంది.. మన తల్లులు, సోదరీమణులు, అమ్మాయిలు నేడు తమకే కాకుండా మొత్తం సమాజానికి కొత్త దిశను సృష్టిస్తున్నారు. తెలంగాణలోని భద్రాచలం మహిళల విజయం గురించి తెలుసుకుంటే మీరు కూడా సంతోషిస్తారు. ఈ మహిళలు పొలాల్లో కూలీలుగా పనిచేసేవారు. వారు తమ జీవనోపాధి కోసం రోజంతా కష్టపడి పనిచేసేవారు. నేడు ఆ మహిళలు చిరుధాన్యాలు నుండి మిల్లెట్ బిస్కెట్లు తయారు చేస్తున్నారు. ఈ బిస్కెట్లు హైదరాబాద్ నుండి లండన్ దాకా 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరుతో వెళ్తున్నాయి. భద్రాచలం మహిళలు స్వయం సహాయక బృందంతో అనుసంధానమై శిక్షణ పొందారు. మిత్రులారా! ఈ మహిళలు మరో ప్రశంసనీయమైన పని చేశారు. వారు గిరి శానిటరీ ప్యాడ్లు తయారు చేయడం ప్రారంభించారు. కేవలం మూడు నెలల్లో వారు 40,000 ప్యాడ్‌లను తయారు చేసి పాఠశాలలు, సమీపంలోని కార్యాలయాలకు పంపిణీ చేశారు. అది కూడా చాలా సరసమైన ధరకు' అంటూ భద్రాద్రి మహిళల ఘనతను ప్రశంసిస్తూ ఆయా మహిళలకు అభినందనలు తెలిపారు. భద్రాద్రి గిరిజన మహిళలు మిల్లెట్ బిస్కెట్లనే కాకుండా సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా తయారుచేసే వివిధ రకాల సబ్బులు షాంపూలు, కరక్కాయ పౌడర్ తేనె, న్యూట్రిమిక్స్ ఉత్పత్తులు గిరిజనులకు సంబంధించిన ప్రొడక్ట్స్ కూడా తయారు చేస్తున్నారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో, హైదరాబాద్‌లోని గవర్నర్ రాజ్‌భవన్‌లో కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇండియా సాంస్కృతిక వైవిధ్యం సౌత్ ఆఫ్ ఇండియా నేపథ్యంలో భాగంగా మినిస్టర్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ మోటా సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆదివాసి గిరిజన మహిళల వివిధ రకాల ఉత్పత్తులు వాటి వలన కలుగు ప్రయోజనాలు,ఇతర రాష్ట్రాల ప్రతినిధులకు , ప్రజలకు తెలియజేసి ప్రాచుర్యంలోకి తేవడం కోసం ఐటిడిఏ భద్రాచలం నుండి మూడు ఎంఎస్ఎంఈ యూనిట్లకు సంబంధించిన సిబ్బందిని వారు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు ఢిల్లీకి పంపించారు. శ్రీరామ జాయింట్ లియాబిలిటీ గ్రూప్‌నకు చెందిన మిల్లెట్ బిస్కెట్ తయారీ మహిళలు వెంకటలక్ష్మి, లలిత, మంగవేణి, సమ్మక్కలను ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు.

## మహాన్యూస్ కార్యాలయంపై బిఆర్ఎస్ గూండాల దాడిని ఖండించిన బండి రమేష్..

**మహాన్యూస్ కార్యాలయంను సందర్శించిన బండి రమేష్..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



మహాన్యూస్ కార్యాలయంపై టిఆర్ఎస్ గూండాల దాడిని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఆదివారం మహా న్యూస్ కార్యాలయాన్ని సందర్శించారు. సంస్థ సిఎండి మారెళ్ళ వంశీని కలిసి జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలోనే ఇలాంటి ఘటన జరగడం మొట్టమొదటిది కావచ్చు అని ఇది దురదృష్టకరమని అన్నారు. తమపార్టీ తరఫున, ప్రభుత్వం తరఫున ఈ ఘటన ఖండిస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలు జరగకుండా దాడికి పాల్పడ్డ దుండగులపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలో ఇలాంటి అరాచకాలు చాలా జరిగాయన్నారు. దీనికి ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలువబడే మీడియాపై ఈ దాడి ఓ ఉదాహరణ అన్నారు. ఇతర పార్టీల నాయకులతోపాటు సొంత మహిళల ఫోన్లు ట్యాప్ చేయడం కూడా దేశంలో మొట్టమొదటిసారి అని అది టిఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ప్రశ్నించే గొంతులు నొక్కి నిజాన్ని రూపుమాపాలని చూడడం టిఆర్ఎస్ పార్టీ పెద్దలకు అలవాటేనన్నారు. ఈ దాడి ప్రారంభం మాత్రమేనని భవిష్యత్తులో ఎలాంటి దాడులు మరిన్ని జరుగుతాయని టీఆర్ఎస్ నాయకులు పేర్కొనడం వారి దౌర్జన్యానికి పరాకాష్ట అన్నారు. ఈ దాడిని మీడియా మొత్తం ఖండించాలని రమేష్ సూచించారు..

## జులై 4న పీఏసీ సమావేశం

**అదే రోజు గ్రామస్థాయి నేతలతో బహిరంగసభ**

**టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ : రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం జులై 4న గాంధీభవన్‌లో జరుగుతుందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పీఏసీ సమావేశం అనంతరం పీసీసీ విస్తతస్థాయి సమావేశం ఉంటుందని తెలిపారు. అదే రోజు సాయంత్రం ఎల్బీ స్టేడియంలో గ్రామస్థాయి నేతలతో భహిరంగ సభ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కమిటీ మీటింగ్‌లో బాగంగా నిర్వహిస్తున్న ఈ సభకు 15 వేల మంది హాజరుకానున్నారని తెలిపారు.

## మొబైల్‌కు దూరంగా ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు..

**ఉత్తమ ప్రతిభ కనబరిచిన150 మంది విద్యార్థులకు అవోపా కమిటీ ప్రతిభ పురస్కారాలు..**

**అవోప రాష్ట్ర అధ్యక్షులు శంకర్...**




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

అవసరానికి తగ్గట్లు మొబైల్ వాడాలని, మొబైల్స్ వాడకం తగ్గిస్తే విద్యార్థుల లక్ష్యాలను సాధిస్తున్నారని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2024..25 కు గాను మేడ్చల్ జిల్లా కు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది విద్యార్థుల కు మేడ్చల్ జిల్లా అవోపా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పి.ఏం.ఏం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అవోపా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి సతీష్ ల చేతుల మీదుగా శంకర్ విద్యార్థుల కు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థులు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు నిత్యం విద్యార్థులు ఉదయం 5 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల అలవాట్లను తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనించాలన్నారు. తప్పుదారిలో ప్రవర్తిస్తున్నారన్న అనుమానం కలిగితే వారిని సన్మార్గంలో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రతి విద్యార్థి తనకు తాను అన్ని రంగాల్లో మొట్టమొదటి స్థానంలో ఉండాలని సంకల్పించుకొని ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే విధంగా వారి వారి ప్రవర్తనాలను మార్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర జిల్లా అవొప సభ్యులు కట్టా రవికుమార్, పార్శి ప్రకాష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా ,రమేష్ కుమార్ గుప్తా, రఘువంశి , నవీన్, వినయ్ తో పాటుగా ఆర్యవైశ్య ప్రముఖులు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని నియోజకవర్గాల యూనిట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

TIMES OF VARTHA (29-06-2025)M_times of varha main (13-2).qxd 6/30/2025 5:59 AM Page 7



# ఢిల్లీ కాంగ్రెస్‌కు ఏటీఎంగా తెలంగాణ



(మొదటి పేజీ తరువాయి)..

ప్రకటించారు. నక్సలైట్లకు మద్దతుగా మాట్లాడేవారు బాధిత కుటుంబాల పరిస్థి తిని తెలుసుకోవాలని హితవు పలికారు. గిరిజన బిడ్డలను, పోలీసులను చంపిన ప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదని, కానీ.. ఇప్పుడు చర్చల కోసం చాలా మంది పిలుపుని స్తున్నారని దుయ్య బట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను నక్సలైట్ల అడ్డాగా మార్చవద్దని సూచించారు. 'ఆపరేషన్ సిందూర్' తో పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పామని అమిత్‌షా తెలిపారు. అయితే పాకిస్థాన్ మాట.. రాహుల్‌గాంధీ నోట వినిపిస్తోందని విమర్శించారు.

**తెలంగాణలో బీజేపీకి అధికారం ఖాయం..**

తెలంగాణలో బీజేపీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని అమిత్‌షా అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు ఉంటేనే.. అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఆదివాసీలు, మహిళలు, దళితులు, ఈబీసీలు, రైతుల అభివృద్ధే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా ఉందన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాగా, రైతును రారాజును చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ప్రభుత్వం పని చేస్తోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పసుపు బోర్డు సాధించుకున్న ఇందూరు రైతులను హీరోలుగా అభివర్ణించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ.. ఇందూరు రైతుల పోరాట ఫలితంగానే పసుపు బోర్డు ఏర్పాటయిందన్నారు. రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్‌రెడ్డి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు దినేశ్ కులాచారి తదితరులు పాల్గొన్నారు.

## పూరీలో తొక్కిసలాట..

(మొదటి పేజీ తరువాయి)..



బంధువులు తప్పుబట్టారు. ప్రోటోకాల్ ఆంక్షలే తమవాళ్ల ప్రాణాలు తోడేశాయని వాపోయారు. పోలీసులంతా వీవీఐపీల భద్రతకు వెళ్లిపోయారని, జనాలను నియంత్రించేందుకు ఎవ్వరూ లేకపోవడం వల్లే తొక్కిసలాట జరిగిందని వారు పేర్కొన్నారు. రద్దీ నేపథ్యంలో శనివారం రాత్రి దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేయడంతో గందరగోళం నెలకొంది. ఆ తర్వాత భక్తులను ఒక్కసారిగా లోపలికి అనుమతించడంతో తొక్కిసలాట జరిగింది. దీనికితోడు రథాలను దగ్గర దగ్గరగా ఉంచడంతో పరిస్థితి అదుపు తప్పింది. శనివారం రాత్రి పోలీసుల జాడే కన్పించలేదని, దీంతో ప్రజలను అదుపు చేయడం సాధ్యపడలేదని మృతుల బంధువులు పేర్కొన్నారు. కాగా పలువురు బీజేపీ మంత్రులు తమ బంధువులు, స్నేహితులను రథాల చెంతకు తీసుకుపోవడానికి ప్రయత్నించినట్టు తెలిసింది. రథయాత్రలో ఈ నెల 27న కూడా తొక్కిసలాట లాంటి పరిస్థితులు, భారీ ఉష్ణోగ్రతల కారణంగా 600 మంది పైగా అస్వస్థతకు గురై ఆస్పత్రుల పాలైన సంగతి విదితమే. రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ గొప్పలు చెప్పుకునే బీజేపీ ప్రభుత్వం ఒడిశా ప్రజలు ఎంతో ఆరాధించే జగన్నాథ రథయాత్రను కూడా సరిగా నిర్వహించలేకపోవడం దారుణమని మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ విమర్శించారు. భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం వల్లే తొక్కిసలాట జరిగిందని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. మృతులకు తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాగా ఘటనకు బాధ్యులంటూ కలెక్టర్, ఎస్పీ, ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు వేశారు. బీజేపీ మంత్రుల బంధువులే కారణంకాగా..వారిని వదిలి తమ అధికారులపై చర్య తీసుకోవటంపై ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

# హైకమాండే ఫైనల్

**క్రమశిక్షణ సంఘానికి తప్పుడు సమాచారం ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నారు**

**కొండా దంపతులు మారని పార్టీ లేదు నోటీసులు ఇచ్చిన విషయం చెప్పకుండా బడాయి ప్రదర్శిస్తున్నారు**

**మాజీ ఎంపి రామసహాయం పేరెత్తితే సహించం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా సంయమనం పాటిస్తున్నాం**

**వరంగల్‌లో కొండా వ్యతిరేక కూటమి ఎంఎల్ఎలు, నేతల భేటీ**



హన్మకొండ: మాజీ ఎంఎల్‌సి కొండా మురళి అంటే ఎవరికీ భయం లేదని, ఆయన చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలపై అధిష్ఠా నం నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ నాయిని రాజేందర్‌రెడ్డి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య అన్నారు. ము రళికి ఇచ్చిన షోకాజ్ నోటీసుకు వివరణ ఇచ్చే ముం దు తన డాబు తగ్గకుండా ఉండేందుకు అధిష్ఠా నం నిర్ణయాలను ధిక్కరించే విధంగా ఉన్నాయ ని వారు వ్యాఖ్యానించారు. హన్మకొండలోని ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెం దిన ఎంఎల్ఎలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ వెంకటరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సమావేశమయ్యారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఎంఎల్ఎ నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ.. కొండా మురళి క్రమశిక్షణ కమిటీకి తప్పుడు వివరాలు ఇచ్చి తప్పించుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు. పార్టీని దెబ్బతీసేలా మాట్లాడి.. ఇప్పుడు అసలు విష యం తప్పుదోవపట్టేలా చేశారని మండిపడ్డారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంఎల్ఎలకు వ్యతిరేకంగా మాట్లాడడమే కాకుండా.. తప్పుడు వివరాలను ఇచ్చి.. మీడియా ఎదుట మళ్లీ ఎంఎల్ఎలపై దురుసుగా మాట్లాడారని అన్నారు. ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. కొం డా మురళి మారని పార్టీ లేదు.. అవకాశాన్ని బట్టి పార్టీలు మారడం.. వ్యక్తులను, లీడర్లను దూషించడం పరిపాటేనని అన్నారు. ఆయన 38 ఏళ్లుగా అందరికీ అండగా ఉంటూ.. పార్టీని కాపాడుతున్నానని చెబుతున్నారని, కొండా దంపతులు ఇప్పటి వరకు టిడిపి, కాంగ్రెస్, వైఎస్సార్ సిపి, బిఆర్ఎస్‌లో వరుసగా మారుతూ వస్తున్నారని అన్నారు. గత ఎన్నికల ముందే వారు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరార, వారు ఏనాడూ కాంగ్రెస్‌లో కుదురుగా లేరన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అందరి కంటే ఎక్కువసార్లు పార్టీ మారింది వారేనని అన్నారు. ఇక పార్టీలు మారడమే కాకుండా, పార్టీ శ్రేణులను, పార్టీ పరిస్థితులను భ్రష్టుపట్టించడం వారి నైజం అన్నారు. క్రమశిక్షణ కమిటీ పిలవకుండానే తనంతట తానే గాంధీభవన్‌కు వచ్చి ఆయనతంటా ఆయనే వివరాలు సమర్పించానని మీడియా ముందు చెప్పారని, నోటీసులు ఇచ్చిన విషయం చెప్పకుండా దాటవేసి తన డాబును ప్రదర్శించారని అన్నారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి పిలుపు మేరకు వచ్చినా.. ఆయన తన గొప్పను చాటుకోవడానికి, మీడియాలో హైలెట్ కావడానికి క్రమశిక్షణ కమిటీ పిలువలేదని చెప్పారని , మల్లు రవి మాత్రం జూలై 5వ తేదీలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించగా.. కొండా మురళి వచ్చారని చెప్పారని అన్నారు.. ఆయన తీరు ఎప్పుడూ ప్రజలను, పార్టీ నేతలను తప్పుదోవ పట్టించే విధంగానే ఉంటుందన్నారు. కొండా మురళి చేసిన ప్రకటన ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుల మనోభావాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. ఈ విషయాలను క్రమశిక్షణ కమిటీ గుర్తించాల్సి ఉంటుందన్నారు. అనేకసార్లు ఎన్నికల్లో ఓడిపోయి.. ప్రజలకు, శ్రేణులకు దూరం అయ్యారన్నారు. ఇక మంత్రిగా ఉండి గత పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీకి మెజార్టీ సాధించలేదని తామెన్నడూ ఓడిపోలేదని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. 2012లో పరకాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సిపి అభ్యర్థిగా, 2018 కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓడిపోయారు. 2008లో కొండా సురేఖ ఎంపి అభ్యర్థిగా ఓడిపోయారని, 2001లో కాంగ్రెస్ నుంచి సంగెం జడ్‌పిటిసి స్థానం నుంచి బరిలో నిలిచి కొండా మురళి ఘోర పరాజయం చవిచూశారని అన్నారు. 2018లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా ఉన్న కొండా దంపతుల ప్రవర్తన నచ్చక కెసిఆర్ మళ్లీ టికెట్ కేటాయించేందుకు నిరాకరించారని వ్యాఖ్యానించారు. ఇది కొండా దంపతుల కుటిల, రౌడీ రాజకీయాల్లోని గణచరిత్ర అని ఎద్దేవా చేవారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేకసార్లు పార్లమెంట్ సభ్యుడిగా, శాసనసభ్యుడిగా ఎన్నికై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పర్చుకున్న రామ సహాయం సురేందర్ రెడ్డిపై పూర్తిగా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం మానుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తున్నామని అన్నారు. 1996 లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సురేందర్ రెడ్డి పోటీ చేసి, తెలుగుదేశం అభ్యర్థి అజ్మీరా చందులాల్ చేతిలో ఓడిపోయారన్నారు. 1996 ఎన్నికల తర్వాత సురేందర్ రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారని అన్నారు. ఆ తర్వాత ఆయన ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత వరంగల్ పార్లమెంట్ ఎస్‌సిలకు, మహబూబాబాద్ ఎస్‌టిలకు రిజర్వ్ అయిందన్నారు. సురేందర్ రెడ్డి నియోజకవర్గాల పునర్ విభజనలో సీటు లేకుండా చేశారని, అందుకే ఆయన తమపై కక్షగట్టి ప్రస్తుత వరంగల్ ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఇబ్బంది పెడుతున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పునర్ విభజనకు ముందే (12 ఏళ్ల) ఆయన రాజకీయాల నుంచి విరమణ తీసుకున్నారన్నారు. కాంగ్రెస్‌కు నిస్వార్థంగా సేవలందించిన సురేందర్ రెడ్డిపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం కొండా మురళి చౌకబారు రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు.

## తెలంగాణలో బిజెపికి అధికారం కల్ల

(మొదటి పేజీ తరువాయి)..



తెలంగాణలోని రేవం త్ సర్కార్ ఎటిఎంలా మారిపోయిందని నిజామాబాద్ గడ్డపై తేల్చిచెప్పిన అమిత్ షా, కేంద్ర హోం మంత్రి హోదాలో విచారణకు ఆదేశించి నిజాయితీ నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.లేకుంటే బిఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కోలేకనే రేవంత్‌ను పావుగా వాడుకుంటున్నారన్న ఆరోపణల్లో నిజం ఉందనుకోవాల్సి వస్తుందని అన్నారు.

**కాళేశ్వరంపై బురదజల్లడమే పని**

ధాన్యం దిగుబడిలో పంజాబ్‌నే తలదన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడం లో కీలకపాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై అమిత్ షా బురదజల్లడం అత్యంత దురదృష్టకరం అని కెటిఆర్ పేర్కొన్నారు. ఎనిమిది మంది ఎంపిలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా, తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక్క ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూ రు చేయకుండా బిజెపి చేస్తున్న అన్యాయాన్ని నా లుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉంటారని చెప్పారు. ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డు కు నిధులు కేటాయించకుండా.. పసుపు బోర్డు ఆఫీసుకు రిబ్బన్ కట్ చేస్తే నయాపైసా ప్రయోజనం ఉండదని విమర్శించారు. పసుపు బోర్డు కా ర్యాలయానికి సొంత భవనం నిర్మించకుండా కెసిఆర్ ప్రభుత్వం నిర్మించిన ఎంఎల్ఎ క్యాంపు కా ర్యాలయంలోనే ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా..? అని ప్రశ్నించారు. అసలు ఒక్క పసు పు బోర్డును ఇన్నిసార్లు ప్రారంభించడం అతిపెద్ద జోక్ అంటూ ఎద్దేవా చేశారు. పసుపు బోర్డు కార్యలయాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు హోటల్ ఏర్పాటు చేస్తున్నామని ఈ జనవరి 14న కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తే, ఇవాళ పసుపు బోర్డు కార్యాలయాన్ని మరోసారి అమిత్ షా ప్రారంభించడం బిజెపి చేసే జుమ్లా పనులకు, చెప్పే జూఠా మాటలకు నిదర్శనం అని కెటిఆర్ విమర్శించారు.

**కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రోహం చేసింది**

నదుల అనుసంధానం ముసుగులో ఎపిలోని టిడిపి ప్రభుత్వం చేపట్టిన బనకచర్లకు కేంద్రం బంగారు బాటలు వేయడం గోదావరిపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాయడమే అని కెటిఆర్ మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం అడవిబిడ్డలకు ఉపాధి కల్పించే బయ్యారం ఉక్కు కర్మాగారానికి పాతరేసి, హైదరాబాద్ రూపురేఖలు మార్చే ఐటిఐఆర్ ప్రాజెక్టును కూడా రద్దు చేసి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ద్రో హం చేసిందన్నారు. పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా, నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తిపలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వాలని కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

# రేవంత్‌కు అవగాహనా లేమి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అవగాన రాహిత్యంతో మాట్లాడుతున్నారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కోసమో, రేవంత్‌రెడ్డి కోసమో పని చేయదని, తెలంగాణ ప్రజల కోసమే పని చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏ మాత్రం సహకరించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై కిషన్ రెడ్డి తీవ్రంగా స్పందించి పై వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏమిటో ప్రధాని మోడీని చూసి తెలుసుకోవాలంటూ రేవంత్‌రెడ్డికి చురకలు వేశారు. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ డిపిఆర్‌కు ఆమోదం తెలియజేయలేదంటూ సిఎం చేసిన వ్యాఖ్యలు అర్ధర లేనివని పేర్కొన్నారు. మెట్రో రైలు రెండో దశ డిపిఆర్‌లో పేర్కొన్న అంశాలు, వాటి సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వం నిశిత పరిశీలన చేస్తోందని అన్నారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, నువ్వు సిద్ధమా అని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. అభివృద్ధిని పక్కన పెట్టి రాజకీయాల కోసం ఎలాపడితే అలా మాట్లాడితే ఎలా అంటూ కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. అవగాహన లేకుండా మీరే కాదు, మీ సహచర మంత్రులు సైతం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు.

**బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఏకగ్రీవం కావాలి**



తమ పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నానని కేంద్ర మంత్రి, ప్రస్తుత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం నోటిఫికేషన్ విడుదలై, సోమవారం నామినేషన్ల స్వీకరణ, సాయంత్రానికి పరిశీలన పూర్తవుతుందని తెలిపారు. జూలై ఒకటో తేదీ మంగళవారం ఎన్నిక నిర్వహించి అధ్యక్షుడు ఎవరనేది ప్రకటిస్తారని చెప్పారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్, పార్టీ కేంద్ర ఎన్నికల అధికారి శోభా కర్లందాజ్లే రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. ఈ ఇద్దరి సమక్షంలోనే నామినేషన్ల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999